పోకిరీల అడ్డాగా ప్లేగ్రౌండ్

రాత్రయితే 'ఎస్పీఆర్‌హిల్స్'లో అసాంఘిక కార్యకలాపాలు



రెహ్మత్‌నగర్ ఎస్పీఆర్‌హిల్స్ ప్లేగ్రౌండ్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): యువతరాన్ని క్రీడల్లో ప్రోత్సహించేందుకు రెహ్మత్‌నగర్ ఎస్పీఆర్‌హిల్స్ క్వారీ స్థలంలోని ఐదెకరాల్లో ఏర్పాటైన ప్లేగ్రౌండ్ 2021లో అందుబాటులోకి వచ్చింది. ఈ ప్లేగ్రౌండ్ పోకిరీలకు అడ్డాగా మారింది. ఆట స్థలానికి ప్రహరీ, సెక్యూరిటీగార్డు లేకపోవడంతో రాత్రి వేళల్లో చుట్టుపక్కల పోకిరీలు ఇక్కడ చేరుతున్నారు. ఈ ప్రాంతం మద్యం, గంజాయి వంటివి తీసుకునేందుకు స్పాట్‌గా మారింది. దీంతో మైదానికి వచ్చే క్రీడాకారులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



గ్రౌండ్ పక్కనే ఉన్న ఎస్ఎస్‌బీనగర్ అంగన్‌వాడీ కేంద్రం

ప్రహరీ, సెక్యూరిటీగార్డు లేకపోవడంతో..

ప్లేగ్రౌండ్‌కు ప్రహరీ, సెక్యూరిటీగార్డు లేకపోవడంతో చీకటి పడితే చాలు పోకిరీలు ఇక్కడ వాలిపోతున్నారు. మద్యం, గంజాయి తాగుతున్నారు. ఖాళీ మందు సీసాలు, గ్లాసులు, వాటర్ బాటిళ్లు ఇక్కడే పడేస్తున్నారు. మైదానంలోనే మల, మూత్ర విసర్జన చేస్తున్నారు. పార్కింగ్‌కు ఉపయోగించుకుంటున్నారు. దీనికి ఆనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణానికి ప్రహరీ లేకపోవడంతో దీని పరిసరాలను కూడా పాడుచేస్తున్నారు. దీంతో అంగన్‌వాడీకి వచ్చే విద్యార్థులు, ప్లేగ్రౌండ్‌కు వచ్చే యువత ఇబ్బంది పడుతున్నారు. ప్లేగ్రౌండ్‌కు ప్రహరీ ఏర్పాటు చేసి, క్రీడా సమయాలు నిర్ధారించి, సెక్యూరిటీగార్డును ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

తాగి రచ్చ చేస్తున్నారు..



ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసినప్పటి నుంచి అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో కూడా రాత్రివేళ మద్యం తాగిన సీసాలను పగలగొడుతున్నారు. ఉదయం రాగానే అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ గాజు పెంకులతోపాటు మల, మూత్రాలు దర్శనమిస్తున్నాయి. రోజూ పరిసరాలను శుభ్రం చేస్తే తప్ప అంగన్‌వాడీ కేంద్రంలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

\- అరుణ, అంగన్‌వాడీ టీచర్

ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని..



ఎస్ఎస్‌బీనగర్ అంగన్‌వాడీ కేంద్రానికి కాంపౌండ్‌వాల్ లేదు. పగలు చిన్న, చిన్న పిల్లలు ఇక్కడ ఉంటారు. ప్లేగ్రౌండ్‌కు వెళ్లేవారు ఈ అంగన్‌వాడీ కేంద్రం మీదుగా వెళ్లాలి. ఈ మార్గంలో యువత వాహనాలపై వేగంగా వెళ్తున్నారు. పిల్లలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీని నిర్మిస్తే మేలు.

\- మంజుల, చిన్నారి తల్లి

లక్ష్మీనర్సింహనగర్‌లో వికసిత్ భారత్



వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో దీపక్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ డివిజన్ లక్ష్మీనర్సింహనగర్‌లో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి స్థానికులకు వైద్య పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా బీజేపీ జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి లంకల దీపక్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా దేశంలో బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, జ్ఞానేశ్వర్, మోహన్, వెంకటేష్, నరసింహ, స్వామి పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్‌పై పోక్సో కేసు నమోదు

యుసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): బాలికను వేధిస్తున్న ఆటోడ్రైవర్‌పై మధురానగర్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెహ్మత్‌నగర్ ఎస్పీఆర్‌హిల్స్‌లో నివాసం ఉంటున్న ఓ కుటుంబానికి చెందిన బాలిక ప్రతీ రోజు స్కూల్‌కు వెళ్లే సమయంలో కార్మికనగర్ ఆటో స్టాండ్ వద్ద ఎండీ యూసుస్ అనే ఆటో డ్రైవర్ వెంట పడుతున్నాడు. అంతేగాకుండా అసభ్యకరమైన మాటలతో వేధిస్తున్నాడు. దీంతో విసిగిపోయిన ఆ బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. బాలిక తండ్రి మంగళవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు యూసుఫ్‌ను అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు.

పార్ట్ టైమ్ ఉద్యోగం పేరిట మోసం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పార్ట్ టైమ్ ఉద్యోగం పేరిట సైబర్ నేరగాళ్లు మహిళకు కుచ్చుటోపి పెట్టారు. బంజారాహిల్స్‌రోడ్డు నెంబర్.14 ఎస్పీనగర్‌కు చెందిన బి.నాగమల్లేశ్వరి సెల్‌ఫోన్‌కు గత నెల 22న ఓ మెస్సేజ్ వచ్చింది. పార్ట్‌టైమ్ ఉద్యోగం కావాలంటే లింక్‌ను క్లిక్ చేయమన్నారు. దీంతో మల్లేశ్వరి లింక్‌ను తెరవగా ఇన్‌స్టాగ్రాంలో తాము ఇచ్చిన టాస్కులు పూర్తి చేస్తే నగదు బహుమతి ఇస్తామన్నారు. మొదటిసారి రూ.500 ఇచ్చారు. అనంతరం అధిక ఆదాయం కోసం డబ్బులు చెల్లించమని సూచించగా రూ.76,176 చెల్లించింది. ఆమెకు అదనపు ఆదాయం సమకూర్చకపోగా ఇన్‌కమ్‌టాక్స్ కింద మరో పది వేలు చెల్లించాలని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. మోసపోయినట్టు గ్రహించిన ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దృష్టి మళ్లించి ఖరీదైన చీరలు చోరీ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): దృష్టి మళ్లించి ఖరీదైన చీరలను కొందరు చోరీ చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.10 ముగ్గా షోరూంకు ఈ నెల 18న కొంతమంది వినియోగదారులుగా వచ్చారు. పెళ్లి కుమార్తె కోసం చీరలు అడిగారు. కొన్ని చీరలను చూసి ఒకటి ఎంపిక చేశారు. బిల్లు కౌంటర్ వద్దకు వచ్చి తమకు 15 శాతం రాయితీ కావాలని అడిగారు. దీనికి సేల్స్‌మన్ పదిశాతం మాత్రమే ఇస్తామని చెప్పాడు. దీంతో వారు వెళ్లిపోయారు. సేల్స్‌మన్ చీరలను చూసుకోగా మూడు ఖరీదైన చీరలు కనిపించలేదు. దీంతో బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రదర్శనలో కలిసి అభరణాలు కాజేశారు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): నగల ప్రదర్శనలో కలిశారు.. ఆభరణాలు కావాలని రూ.5 లక్షలు అడ్వాన్స్ ఇచ్చారు.. అనంతరం రూ.84 లక్షల నగలు తీసుకొని డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్‌కు చెందిన వేందాష్‌గుప్తా తిబారుమల్‌రామ్‌నివాస్ జెమ్స్, జువెలరీ పేరిట వ్యాపారం చేస్తున్నాడు. గతేడాది డిసెంబర్ 22 నుంచి 25 వరకు జైపూర్‌లో జరిగిన జైపూర్ జువెలరీ ప్రదర్శనకు వెళ్లాడు. అక్కడ దిలీప్ తకార్షిఅంగస్, ధనుంజయ్‌లు కలిశారు. బెంగళూరు వారు మహాలక్ష్మీ జువెలరీస్ పేరిట వ్యాపారం నిర్వహిస్తున్నట్టు చెప్పడంతో వేందాష్‌గుప్తా ప్రదర్శనలో ఉంచిన కొన్ని నగల డిజైన్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబర్చారు. అనంతరం వారు జూబ్లీహిల్స్ వచ్చి తమ నగల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చారు. కొన్ని రోజుల తర్వాత వేందాష్‌గుప్తా రూ.84 లక్షల విలువ చేసే ఆభరణాలు సిద్ధం చేసి వాటిని ధనుంజయ్ ఇచ్చిన చిరునామాకు పంపించాడు. మిగతా బ్యాలెన్స్ పంపించాలని వారికి ఫోన్ చేయగా ప్రతీ రోజు పంపిస్తామంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అనుమానం వచ్చిన వేదాంష్ బెంగళూరుకు వెళ్లగా అక్కడ దిలీప్, ధనుంజయ్ చెప్పిన చిరునామాలో ఎటువంటి నగల షాపు కనిపించలేదు. దీంతో వేందాష్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విధులకు వెళ్లొచ్చేలోగా నగదు మాయం

యుసుఫ్‌గూడ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): తాళం వేసి విధులకు వెళ్లి వచ్చేలోగా ఇంట్లోని రూ.2లక్షలను దుండగులు దోచుకెళ్లిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన గీతాగణేష్ షిండే ఈస్ట్ రెహ్మత్‌నగర్‌లో కొంతకాలంగా నివాసం ఉంటోంది. బ్యూటీషియన్‌గా విధులు నిర్వహిస్తుంది. ఆమెతో పాటుగా తన స్నేహితులు స్వాతి ఉత్తమ్ నటోడే అంజలి రాజేష్ శర్మ, శీతల్ భీంరాజ్‌లు కూడా ఒకే గదిలో కలిసి ఉంటారు. ప్రతీ రోజు ఉదయం 10.30గంటలకు ఎవరి విధులకు వారు వెళ్తారు. తాళం చెవి మాత్రం ఎవరు ముందు వస్తే వారికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు వాష్‌రూమ్‌లో భద్రపరిచి వెళ్తారు. ఈ క్రమంలో 18వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో స్వాతి ముందుగా తన గదికి వచ్చి తాళం కోసం వెతికింది. వాష్‌రూమ్‌లో ఉండాల్సిన తాళం లేకపోవడంతో ఫోన్ చేసి మిగిలిన మిత్రులను అడిగింది. మిగిలిన వారు తమ వద్ద కూడా లేదని చెప్పడంతో రహస్యంగా దాచిన మరోతాళం చెవితో రూమ్‌ను తెరిచి చూడగా దుస్తులు చిందరవందరగా పడి ఉన్నాయి. గీత పర్సులో ఉండాల్సిన రూ.1.03 లక్షలు, అంజలికి చెందిన రూ.58వేలు, స్వాతి రూ.18వేలు, శీతల్‌కు చెందిన రూ.19వేలు కనిపించలేదు. దీంతో బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమన్వయంతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): శాఖల మధ్య సమన్వయంతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చని వక్తలు అభిప్రాయ పడ్డారు. మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో 'మానవ అక్రమ రవాణా నిరోధం, తప్పిపోయిన వారిని గుర్తించడం' అనే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గవర్నమెంట్ రైల్వే పోలీస్, యూఎస్ కాన్సులేట్, బచ్‌పన్ బచావో అందోళన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అదనపు డీజీపీ (రోడ్డు భద్రత) మహేష్ భగవత్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ముఠాలు ఎలా పనిచేస్తాయి, కట్టడిలో దర్యాప్తు సంస్థలకు ఎదరయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై వివరించారు. మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో తెలంగాణ మహిళా భద్రత విభాగం అనుసరిస్తున్న విధానాల్ని యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్ అభినందించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, తప్పిపోయిన వారిని గుర్తించేందుకు కొంత కాలంగా మహిళా భద్రత విభాగం చేపట్టిన, కొనసాగిస్తున్న అంశాల్ని ఆ విభాగం డీఐజీ రేమా రాజేశ్వరి వెల్లడించారు. మానవ అక్రమ రవాణా కట్టడి, తప్పిపోయిన వారిని గుర్తించేందుకు ఆయా విభాగాలు అనుసరించాల్సిన విధానాలపై ఎస్‌ఓపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్), టెక్నాలజీ వాడకం తదితర అంశాలపై వర్క్‌షాప్‌లో చర్చించారు.

IN THE COURT OF THE XIV ADDL.CHIEF JUDGE COURT, CITY CIVIL COURTS COMPLEX, AT HYDERABAD.

I.A. No. 187 OF 2022
IN
O.S. NO. 123 OF 2012.

Between:
M/s. Padmapriya Constructions
Hyderabad. ...Petitioner/Plaintiff
And
Mr. Mahesh Kumar Agarwal And two others.
....Respondent/Defendants.

To:
1. Mrs. K.Vidhyulatha, S/o.K.S.D.Satyaraj, Aged 61 years, Occ: Lecturer R/o 14/367-D, New, Back side of Swagath Hotel, Kamalanagar, Anathapur District.
2. Mr. G.Ravindra Babu Donald, S/o Late G.Rajarathnam, R/o 76/3 RT S.R.Nagar Colony, Hyderabad. ...Respondent/Defendants

Whereas the above I.A. No. 187 of 2022 in O.S. No. 123 of 2012 and the I.A. is posted to 13th March 2024 (Wednesday) for your appearance and reply if any.

You are hereby advised to appear on the said date i.e 13th March 2024 (Wednesday) at 10.30 AM before the said Hon'ble Court, and in the event of failure of your appearance on the said day, the matter will be dealt with and decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
K. SRILATHA, Advocate,
H.No.12-13-528/52, Flat No. 204, Sri Sai Nivasam, Street No.14, Nagarjuna Nagar, Colony, Tarnaka, Hyderabad-500040. Cell-9849733396
Place: Hyderabad, Date: 19th February 2024.

అత్యాధునిక సదుపాయాలతో ఎస్ టు డెంటల్ కేర్ ఆస్పత్రి



ఎస్ టు డెంటల్ కేర్ ఆస్పత్రిని ప్రారంభిస్తున్న డాక్టర్ షణ్ముఖరామ్, డాక్టర్ సాహితి

మోతీనగర్ ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్లుగా దంత వైద్యరంగంలో సేవలందిస్తున్న ఎస్ టు డెంటల్ కేర్ ఆస్పత్రి తాజాగా తమ సేవలను మాదాపూర్‌లో ప్రారంభించింది. ఈ ఆస్పత్రిని మంగళవారం యువ దంత వైద్యులు డాక్టర్ షణ్ముఖరామ్, డాక్టర్ సాహితి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన దంత వైద్యం అందించడమే తమ లక్ష్య మన్నారు. నూతన భవనంలో అత్యున్నతమైన టెక్నాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

'నిందితులు చట్టసభలకు వెళ్లకుండా చూడాలి'



రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపిన లేఖను ప్రదర్శిస్తున్న ఫోరం ఫర్ డెమోక్రసీ అండ్ గ్లోబల్ పీస్ ప్రతినిధులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 20 (ఆంధ్ర జ్యోతి): నిందితులు ఎన్నికల్లో గెలిచి చట్టసభలకు వెళ్లి చట్టాలు చేస్తున్నారని పలువురు వక్తలు ఆరోపించారు. వారికి మనమే అధికారం ఇచ్చి తప్పు చేస్తున్నామని అన్నారు. ఫోరం ఫర్ డెమోక్రసీ అండ్ గ్లోబల్ పీస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ అధ్యక్షుడు అనంతుల శ్యామ్‌మోహన్, ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బండారి కమలాకర్ రావు, కార్యదర్శి శ్రావణ్, కెప్టెన్ పాండురంగారెడ్డి, డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు సమగ్రమైన నైతిక ప్రవర్తనా నియమావళి రూపొందించి అమలు చేయాలని కోరుతూ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ఎన్నికల సంఘానికి రాసిన లేఖను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు బూతులు ఎక్కువగా మాట్లాడుతున్నారని, దీనివల్ల చాలామంది సమావేశాలు, చర్చాగోష్ఠులు కుటుంబ సభ్యులతో కలిసి చూడలేకపోతున్నారని అన్నారు. నిందితుడు చట్టసభల్లోకి వెళితే ఐదేళ్ల జీతభత్యాలు, పింఛన్ ఇవ్వకూడదన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేటప్పుడే అభ్యర్థుల చరిత్ర తెలుసుకోవాలన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ద్వారా 1,600 పోస్టులు భర్తీ చేయాలి

● ఆర్.కృష్ణయ్య డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో గ్రూప్-1 ద్వారా 1,600 పోస్టులు భర్తీ చేయాలని రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రూప్-1 ద్వారా 563 పోస్టుల భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, కానీ కరెక్టుగా లెక్కిస్తే 1,600 పైగా పోస్టులు వస్తాయని ఆయన అన్నారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ కారణంగా భారీ సంఖ్యలో గ్రూప్ 1, 2, 4 పోస్టులు ఏర్పడతాయని, కొత్త జిల్లాలకు, మండలాలకు, మునిసిపాలిటీకు పోస్టులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాటిలో గ్రూప్-1 పోస్టులు 50 శాతం, గ్రూప్-2 పోస్టులు 30-40 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కింద భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వికారాబాద్‌లో 21 నుంచి గోల్ఫ్ టోర్నమెంట్

నార్సింగ్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లోని ఊటీ గోల్ఫ్‌కౌంటీలో ఈ నెల 21 నుంచి 24 తేదీల మధ్య ఊటీ మాస్టర్ 2024 గోల్ఫ్ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ టోర్నీని డ్రీమ్‌వ్యాలీ గ్రూప్ నిర్వహిస్తుందని నిర్వహకులు తెలిపారు. మంగళవారం నార్సింగ్‌లోని డ్రీమ్‌వ్యాలీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డ్రీమ్‌వ్యాలీ గ్రూప్ ఎండీ సంతోష్‌రెడ్డితో కలిసి నిర్వాహకులు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డ్రీమ్‌వ్యాలీ సీఈవో పృథ్వీరెడ్డి మాట్లాడుతూ మొదటి బహుమతి కోటి రూపాయిలు ఉంటుందని ఆయన తెలిపారు.

8 నుంచి జూబ్లీహిల్స్ శ్రీవారి ఆలయ బ్రహ్మోత్సవాలు

తిరుపతి (రవాణా), ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మార్చి 8 నుంచి 16వ తేదీ వరకు జరగనున్నాయి. 7వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మరుసటి రోజు నుంచి ఉదయం 8 నుంచి 9గంటల వరకు, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 17న సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు పుష్పయాగం జరుగుతుంది. తిరుపతిలో మంగళవారం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తదితరులు ఆవిష్కరించారు. ఆలయ డిప్యూటీ ఈవో రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



కీర్తిశేషులు విజయనిర్మల జయంతి సందర్భంగా నానక్‌రాంగూడలోని విజయకృష్ణ హౌస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ హీరో సురేష్, పవిత్రలకు కేక్ తినిపిస్తున్న ఆల్ ఇండియా కృష్ణ, మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు ఖాదర్ గోరీ, రమణ, పద్మాలయ శర్మ తదితరులు

ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్‌కే..



కోదండరాంను కలిసిన వేణుగోపాలస్వామి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలోనూ అటు కేంద్రంలోనూ మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ నేత, సీపీ వేణుగోపాలస్వామి అన్నారు. మంగళవారం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాంను మర్యాద పూర్వకంగా కలిశారు. తన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన పలు సేవా కార్యక్రమాలను వివరించారు. తనకు సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ టికెట్ వచ్చేలా సహకరించాలని కోరారు. అనంతరం వేణుగోపాలస్వామి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారనుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోపు ప్రతిపక్ష పార్టీల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని తెలిపారు.

సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతాకుంభ్-2024



సువర్ణ భగవత్ రామానుజస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధి ముచ్చింతల్‌లో గల సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతాకుంభ్ - 2024 ద్వితీయ బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆధ్యాత్మిక గురువు త్రిదండి రామానుజ చిన జీయర్‌స్వామి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉదయం అర్ఘాభిషేకం ఘనంగా జరిగింది. సువర్ణమూర్తి భగవత్ రామానుజస్వామికి ఉత్సవారంభ స్నపనం నిర్వహించారు. ఆరుద్ర అనేది రామానుజుల అవతార నక్షత్రం అని, ఈ క్షేత్రానికి అధిష్ఠాన దేవుడు శ్రీరామచంద్రుడని, ప్రతీ ఆరుద్ర నక్షత్రం నుంచి చిత్త నక్షత్రం వరకు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని చినజీయర్ స్వామి తెలిపారు. కాగా 108 దివ్య దేశాల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన జీయర్‌స్వామి భక్తులనుద్దేశించి మాట్లాడారు. అయోధ్య రాముడు మాత్రం పుర్వసు నక్షత్రంలో జన్మించాడన్నారు. తిరునక్షత్ర ప్రయుక్త తిరుమంజనంతో శుభారంభం జరుగుతోందని ఆయన తెలిపారు. శ్రీ రామానుజుల వారికి అలంకరణ చేసి అష్టోత్తర శతనామ అర్చన జరిపించామన్నారు. మొదటి రోజు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. నగరంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రల భక్తులు వేలాదిగా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. చివరగా భక్తులకు చిన జీయర్‌స్వామి మంగళా శాసనాలు అందజేశారు. మరో వారంపాటు జరిగే బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా స్వామిజీ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని స్వామిజీ తెలిపారు. కార్యక్రమంలో అహోబిల జీయర్‌స్వామి, దేవనాథ జీయర్‌స్వామి పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన బీజేపీ

● జస్టిస్ చంద్రకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

పంజాగుట్ట, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇస్తామని 2014 ఎన్నికల్లో బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొని రైతులను మోసం చేసిందని, పదేళ్ల అధికారంలో ఉన్నా రైతుల డిమాండ్లను పట్టించుకోకుండా వారి ఉద్యమాన్ని అణచివేయడానికి క్రూరమైన పద్ధతులు అమలు చేస్తోందని పలువురు వక్తలు ఆరోపించారు. మోదీ పదేళ్ల పాలనలో 7.50 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, బడా కార్పొరేట్ సంస్థలకు 14 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని వారు ఆరోపించారు. తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ రైతుల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ సమితి అధ్యక్షుడు ఓర్సు ఇంద్రసేన అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రైతు పంటను మార్కెట్‌కు తెచ్చినప్పుడు దళారులు, వ్యాపారులు ధరలు తగ్గించి దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. సమావేశంలో తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు జి.రవీందర్, తెలంగాణ సమాఖ్య అధ్యక్షుడు కరుణాకర్ దేశాయ్, వివిధ సంఘాల ప్రతినిధులు నైనాల గోవర్ధన్, సాగరా బేగం, అంబు రాథోడ్, ప్రొఫెసర్ పద్మజా షా, పృథ్వీరాజ్ యాదవ్, కామేశ్వర్ రావు, పాశం యాదగిరి పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రిస్టియన్లు, చర్చిలపై దాడులకు ఖండన



సమావేశంలో మాజీ డీజీపీ స్వరణ్‌జిత్‌సేన్, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెండు నెలలుగా క్రిస్టియన్లు, చర్చిలు, పాస్టర్లపై జరిగిన దాడులను గ్లోబల్ అలయన్స్ ఆఫ్ క్రిస్టియన్ లీడర్స్, క్రిస్టియన్ జేఏసీ, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఖండించారు. దాడులపై ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అన్ని క్రైస్తవ సంఘాలు ఏకమై దాడుల నివారణకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'వాయిలెన్స్ అగైనెస్ట్ క్రిస్టియన్స్ ఇన్ తెలంగాణ' అనే అంశంపై జేఏసీ అధ్యక్షుడు జి.డేవిడ్ శాంత్‌రాజ్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. అన్ని సంఘాలు సమష్టిగా ఉండాలని ఏపీ విశ్రాంత డీజీపీ స్వరణ్‌జిత్ సేన్ అన్నారు. బయటి వ్యక్తులు ప్రార్థనా మందిరాలు, క్రైస్తవులపై దాడులు చేస్తున్నారని, వీటి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరితో కాదు కొంతమందితోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అన్ని సంఘాలు ఒకే వేదిక మీదికి వచ్చి వాటిని ఎదుర్కోవాలని సూచించారు. జన్నాడ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ప్రార్థనా మందిరాలపై కొందరు దాడి చేశారని, అడ్డుకున్న వారిని దారుణంగా కొట్టారని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్, సాగరాబేగం, వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు జేరూ సలేం మత్తయ్య, బిషప్ విల్సన్ సింగం, జోసెఫ్, ఇస్లాముద్దీన్, పీటర్, షాబాజ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

ఆనంద్‌నగర్ కాలనీకి ఎన్నికలు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్‌నగర్‌కాలనీ ప్రతినిధులు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ఆనంద్‌నగర్‌కాలనీ సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని ఆ కాలనీకి చెందిన కొందరు డిమాండ్ చేశారు. మంగళవారం కాలనీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ ప్రతినిధులు మాట్లాడారు. కమిటీ పదవికాలం ముగిసి 11 నెలలు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. ప్రస్తుతం కాలపరిమితి పూర్తయిన కమిటీ కాలనీ అభివృద్ధిని పట్టించుకోకపోవడం లేదని ఆరోపించారు. కాలనీ అభివృద్ధి చెందాలంటే వెంటనే నూతన కమిటీ కోసం ఎన్నికలను నిర్వహించాలని కోరారు. సమావేశంలో కాలనీ ప్రతినిధులు బాలేష్, ఎస్ఎస్‌కే రాజు, సుజిత్‌సింగ్, కిరణ్ కుమార్, బి.రాజు, పెగడ ఆకాష్, దయానంద్, మోహన్‌సింగ్, శ్రీనివాస్, బాలరాజు, అశోక్, రాజేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



భరతనాట్యంలో ప్రతిభ కనబరిచిన అడ్డగుట్టకు చెందిన జ్యోతిప్రియకు సోమవారం జీసీఎస్ వల్లారి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ అవార్డును అందజేశారు. అదేవిధంగా అడ్డగుట్ట తుకారాంగేట్‌కు చెందిన సోషల్ వర్కర్లు శోభ, ప్రవీణ్‌కుమార్, సువర్ణ, భాగ్య, సమ్మయ్య, లక్ష్మి, ఆర్.మల్లేష్, జయశ్రీలకు చైర్మన్ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.

- అడ్డగుట్ట -ఆంధ్రజ్యోతి



రాజ్యసభ సభ్యుడిగా నియమితుడైన కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్‌ను సికింద్రాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవాలయ మాజీ ధర్మకర్త ఎడ్ల రాజ్‌కుమార్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీధర్ అభినందించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో అనిల్‌కుమార్ మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

- రాంగోపాల్‌పేట్ - ఆంధ్రజ్యోతి



నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు

నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులోని వీర హనుమాన్ దేవస్థానంలో మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. భక్తులు అనిష్‌కుమార్, సౌమ్యలు ఈ క్రతువును పూర్తిచేశారు. అంతకు ముందు సుబ్రహ్మణ్య హోమాన్ని నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఈ హోమ క్రతువును నిర్వహిస్తారని, ఈ హోమంలో పాల్గొన్నా, పూజలు చేసినా పూర్వీకుల వల్ల జరగరాని అపచారాలు ఏవైనా ఉన్నా అవి కూడా తొలగి అందరూ క్షేమంగా ఉంటారని భక్తుల విశ్వాసమని హోమ క్రతువులను నిర్వహించిన పండితులు పేర్కొన్నారు. ఈ సుబ్రహ్మణ్య హోమం, పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బస్సు కింద పడ్డ మహిళ.. డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ప్రాణాపాయం

తిరుమలగిరి ఫిబ్రవరీ 20 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం పెను ప్రమాదం తప్పింది. హకీంపేట్ డిపోకి చెందిన బస్సు హకింపేట్ నుంచి సికింద్రాబాద్ వైపు వెళుతుండగా లోత్‌కుంట బస్‌స్టాప్ వద్ద రాగానే మహిళలు అధిక సంఖ్యలో బస్సు ఎక్కడానికి ప్రయత్నం చేశారు. డ్రైవర్ బస్సును ముందుకు పోనిచ్చాడు దీంతో ఓ మహిళ కిందపడిపోయింది. దీన్ని గమనించిన డ్రైవర్ బస్సును వెంటనే ఆపాడు. మహిళ ప్రమాదం నుంచి బయటపడింది. సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు.

సమన్వయంతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : శాఖల మధ్య సమన్వయంతోనే మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో 'మానవ అక్రమ రవాణా నిరోధం, తప్పిపోయిన వారిని గుర్తించడం' అనే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గవర్నమెంట్ రైల్వే పోలీస్, యూఎస్ కాన్సులేట్, బచ్‌పన్ బచావో ఆందోళన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అదనపు డీజీపీ (రోడ్డు భద్రత) మహేష్ భగవత్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ముఠాలు ఎలా పనిచేస్తాయి, కట్టడిలో దర్యాప్తు సంస్థలకు ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై వివరించారు. మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో తెలంగాణ మహిళా భద్రత విభాగం అనుసరిస్తున్న విధానాల్ని యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్ అభినందించారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, తప్పిపోయిన వారిని గుర్తించేందుకు కొంతకాలంగా మహిళా భద్రత విభాగం చేపట్టిన, కొనసాగిస్తున్న అంశాల్ని ఆ విభాగం డీఐజీ రేమా రాజేశ్వరి వెల్లడించారు. మానవ అక్రమ రవాణా కట్టడి, తప్పిపోయిన వారిని గుర్తించేందుకు ఆయా విభాగాలు అనుసరించాల్సిన విధానాలపై టెక్నాలజీ వాడకం తదితర అంశాలపై వర్క్‌షాప్‌లో చర్చించారు.

అర్ధరాత్రి వరకు రోడ్డుపై వ్యాపారాన్ని కొనసాగిస్తున్న వ్యక్తికి రెండు రోజుల జైలు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : వ్యాపార సంస్థల నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడింది. సెక్రటరియేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం సంతోష్ జైస్వాల్ (37) నెక్లెస్ రోడ్డులోని జల్ విహార్ ఎదురుగా ఉన్న విజయ డెయిరీ పార్లర్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా 19వ తేదీ అర్ధరాత్రి దాటినా డెయిరీ పార్లర్‌ను మూసి వేయకపోవడంతో పోలీసులు అతనిపై ఐపీసీ 188,186, సీపీ యాక్ట్ 21/76 ప్రకారం కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మెజిస్ట్రేట్ కేసును పరిశీలించి రూ.1550 జరిమాన, 2రోజులు జైలు శిక్షను విధించారు.



గోల్ఫ్ టోర్నమెంట్ వివరాలు వెల్లడిస్తున్న దృశ్యాలు

వికారాబాద్‌లో 21 నుంచి గోల్ఫ్ టోర్నమెంట్

నార్సింగ్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్‌లోని ఊటీ గోల్ఫ్‌కౌంటీలో ఈనెల 21 నుంచి 24 తేదీల మధ్య ఊటీ మాస్టర్ 2024 గోల్ఫ్ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ టోర్నీని డ్రీమ్‌వ్యాలీ గ్రూప్ నిర్వహిస్తుందని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నార్సింగ్‌లోని డ్రీమ్‌వ్యాలీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డ్రీమ్‌వ్యాలీ గ్రూప్ ఎండీ సంతోష్‌రెడ్డితో కలిసి నిర్వాహకులు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డ్రీమ్‌వ్యాలీ సీఈవో పృథ్వీరెడ్డి మాట్లాడుతూ మొదటి బహుమతి కోటి రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో హేమాహేమీలు పాల్గొంటున్నారని, డిపెండింగ్ చాంపియన్ మను గంధా, కరణ్ ప్రతాప్‌సింగ్, రాహుల్‌గంగ్లీ, ఉదయ్‌నానే, సచిన్ బైసోయాతో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్, కొన్ని దేశాలు నుంచి కూడా ప్రముఖులు పాల్గొంటారని, అమెరికా, జర్మనీ నుంచి కొంతమంది క్రీడాకారులు వస్తున్నారని వారు తెలిపారు.

మహంకాళి అమ్మవారికి లక్ష పుష్పార్చన

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు సిక్ విలేజ్‌లో గల చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి మహంకాళి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా మంగళవారం భక్తులు ఆనంద్, నీరజ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన, 108 కలశాలతో అభిషేకం, కుంకుమ అర్చనలు గావించారు. ఉదయం అమ్మవారిని పసుపు కొమ్ములతో ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనంతరం జపహోమార్చనాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఈ లోకాన్ని పరిపాలిస్తూ రక్షిస్తున్న అమ్మవారికి పసుపు సత్వగుణానికి ప్రతీక కాబట్టి అమ్మవారిని పసుపు వర్ణానికి చెందిన పసుపు కొమ్ములతో అలంకరించి లక్ష పూలతో అర్చన చేశామని ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసచారి వివరించారు. ప్రత్యేక పూజలు అభిషేకము, మహా హారతి అనంతరం భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి పసుపు కొమ్ముల అలంకరణ భక్తులకు కనువిందు చేసింది. పూజలు



సిక్ విలేజ్‌లోని శ్రీదేవి మహంకాళి అమ్మవారి ఆలయంలో కలశాలతో అభిషేకానికి వస్తున్న మహిళలు

అనంతరం కలశాలతో గుడిచుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం అమ్మవారికి అభిషేకం చేశారు. భక్తుల నామస్మరణలతో ఆలయం మారుమ్రోగిపోయింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శివనారాయణ, ఈవో సురేందర్ పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పూజలు అనంతరం అన్నదానం చేశారు.

సామూహిక కుంకుమార్చనలు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి దేవస్థానంలో మాఘమాస ఏకాదశి అయిన మంగళవారం సామూహిక కుంకుమార్చనలు ప్రారంభమయ్యాయి. అద్దాల మండపంలో మేరు శ్రీచక్రానికి శ్రీ విద్యాపారాయణదారులైన వేణుమాధవ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కుంకుమార్చనలను దేవాదాయ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి కలశ స్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం బ్రాహ్మణ ముత్తైదువకు సువాసిని పూజను నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తులను వివిధ రకాల కాయగూరలతో సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త, ధర్మకర్తల మండలి చైర్మన్ సురిటి రామేశ్వర్, ధర్మకర్తలు రామమోహన్ యాదవ్, అరుణ్ భట్, విశ్వనాథం, మాణిక్‌రావు, బచ్చు మహేష్, దుబయ్ శ్రీను, పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.



శాకాంబరీ అలంకారంలో శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారు



సామూహిక కుంకుమార్చనలో భక్తులు

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూస్తామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో పీజీ రోడ్డులో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

డిమ్మీ పాన్ షాప్ నుంచి రామ మందిరం వరకు దెబ్బ తిన్న రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఈ రోడ్డు నిర్మాణం కోసం 30 లక్షల రూపాలయలు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని, కోట్లాది రూపాయలు వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పీజీ రోడ్డు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో బేగంపేట్ కార్పొరేటర్ టి.మహేశ్వరి, జీహెచ్‌ఎంసీ బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, డీజీఎం శశాంక్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీహరి, కొశికె కిషోర్ కుమార్, ఆరీఫ్, అరుణ్ భట్, ప్రవీణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

సిక్కు సమాజ్‌కు అండగా ఉంటా

మారేడ్‌పల్లి,ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : సిక్కు సమాజ్‌కు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల అమీర్‌పేట్‌లోని గురుద్వార్ కమిటీకి జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన దర్శన్ సింగ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌లు మంగళవారం మాజీ కార్పొరేటర్‌తో కలిసి ఆయనను వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, సిక్కు సమాజ్‌కు చెందిన టిల్లు, సుమిత్ సింగ్, అజ్జు, లాహోర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై దాడికి పాల్పడిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో ప్రజాజీవనానికి ఆటంకం కలిగించటంతో పాటు పోలీసులపై దాడికి పాల్పడిన వ్యక్తికి 14రోజులు జైలుశిక్ష పడిన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై బాలరాజు కథనం ప్రకారం పద్మారావునగర్ హమాలీబస్తీకి చెందిన ఉప్పరి రఘు(34) ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 19వ తేదీ రాత్రి ఏడుగంటల సమయంలో ఫుల్లుగా మద్యం సేవించిన రఘు హమాలీబస్తీలో తన ఇంటి వద్ద వీరంగం చేస్తూ ప్రజాజీవనానికి ఆటంకం కలిగిస్తున్నాడు.

బస్తీకి స్థానిక మహిళ శివరాణి 100కు డయల్ చేసి ఫిర్యాదు చేయటంతో సమాచారమందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడు రఘును అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుండగా మార్గం మధ్యలో చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయం వద్ద రఘు నడిరోడ్డుపై గట్టిగా కేకలు వేస్తూ అసభ్యపద జాలంతో కానిస్టేబుల్స్‌ను తిడుతూ వారిపై దాడి పాల్పడ్డాడు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంత రాయం ఏర్పడింది. ఇరువురు కానిస్టేబుల్స్ స్వల్పంగా గాయపడ్డారు. బ్రీత్ అనలైజన్ పరీక్ష నిర్వహించగా నిందితుడు రఘు ఫుల్లుగా మద్యంసేవించినట్లు (239/100 ఎంఎల్) నిర్ధారణ అయింది. పబ్లిక్ న్యూసెన్స్, పోలీసులపై దాడి, విధులకు ఆటంకం చంపుతానని బెదిరింపు తదితర సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి నిందితుడు రఘును మంగళ వారం సికింద్రాబాద్ 10ఎంఎం కోర్టులో హాజరు పర్చారు. పద్నాలుగు రోజులు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంతి ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడు ఉప్పరి రఘును చంచల్‌గూడకు తరలించినట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.



జైలుశిక్ష పడిన రఘు

గ్రూప్-1 ద్వారా 1,600 పోస్టులు భర్తీ చేయాలి

● రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో గ్రూప్-1 ద్వారా 1,600 పోస్టులు భర్తీ చేయాలని రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రూప్-1 ద్వారా 563 పోస్టుల భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, కానీ కరెక్టుగా లెక్కిస్తే 1,600 పైగా పోస్టులు వస్తాయని ఆయన అన్నారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కృష్ణయ్య విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ కారణంగా భారీ సంఖ్యలో గ్రూప్ 1, 2, 4 పోస్టులు ఏర్పడతాయని, కొత్త జిల్లాలకు, మండలాలకు, మునిసిపాలిటీకు పోస్టులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాటిలో గ్రూప్-1 పోస్టులు 50 శాతం, గ్రూప్-2 పోస్టులు 30-40 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కింద భర్తీ చేయాలన్నారు. ఒకే దఫా గ్రూప్ 1, 2, 3, 4 పోస్టులతో పాటు టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేస్తున్నందున మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ ఎంపికవుతారని, ఒకే పోస్టును ఎంచుకోవడం వల్ల మిగతా పోస్టులు బ్యాక్‌లాగ్ కింద పడిపోతాయని తెలిపారు. కాబట్టి ఒకేసారి ఫలితాలు ప్రకటించడం, ఆప్షన్ పద్ధతి, వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశ పెట్టడం వంటి చర్యలు తీసుకుంటే పోస్టులు మిగిలిపోకుండా భర్తీ అవుతాయని ప్రభుత్వానికి కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

పదేళ్ల నుంచి అద్దె చెల్లించకుండా..

బలవంతంగా ఖాళీ చేయించారంటే ఎలా ?

● ఎంఎస్‌ఎంఈ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ పిటిషన్‌లో జోక్యానికి హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : పదేళ్ల నుంచి అద్దె చెల్లించకుండా.. 2014లో లీజు గడువు ముగిసినా ఇంకా అక్కడే కొనసాగుతూ బలవంతంగా ఖాళీ చేయించారంటే ఎలా అని ఎంఎస్‌ఎంఈ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ అసోసియేషన్, ఆ సంస్థ డైరెక్టర్ దూడ సురేశ్‌కుమార్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఆ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌లో జోక్యానికి నిరాకరించింది. ప్రభుత్వరంగ సంస్థ అయిన తెలంగాణ స్టేట్ టెక్స్‌టైల్స్ కాంప్లెక్స్ కోఆపరేటివ్ సొసైటీ నాంపల్లి చేనేత భవన్‌కు చెందిన 9200 చదరపు అడుగుల కాంప్లెక్స్ స్థలాన్ని ఎంఎస్‌ఎంఈ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ అసోసియేషన్ లీజుకు తీసుకుంది. 2011 డిసెంబర్ 20న లీజుకు తీసుకోగా 2014 డిసెంబర్ 19తో గడువు ముగిసింది. గడువు ముగిసినా పిటిషనర్ సంస్థ అక్కడే కొనసాగుతూ రూ.49.78లక్షల అద్దె బకాయిలు పడింది. తాజాగా తమకు ఎలాంటి సమాచారం, నోటీసు ఇవ్వకుండా చట్టబద్ధమైన ప్రక్రియ పాటించకుండా తాళాలు పగలగొట్టి అక్రమంగా విలువైన సామగ్రి తీసుకెళ్లారని.. తప్పుడు ఆరోపణలతో క్రిమినల్ కేసు పెట్టారని.. సహజ న్యాయసూత్రాలకు, రెంట్ కంట్రోల్ యాక్ట్‌కు విరుద్ధంగా ప్రతివాదులు వ్యవహరించారని పేర్కొంటూ పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. ఇది ఒప్పంద ఉల్లంఘనకు సంబంధించిన వివాదమైన నేపథ్యంలో ఇందులో జోక్యం చేసుకోవాలని పేర్కొంటూ సింగిల్ జడ్జి పిటిషన్‌ను కొట్టేశారు. దీంతో పిటిషనర్లు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. అప్పీలుదారులు వివాదంలో ఉన్న లీజుభవనం యజమానులు కాదని.. 2012 నుంచి 2022 వరకు అద్దె చెల్లింకపోవడంతో రూ.49.78లక్షల బకాయిలు ఉన్నాయని పేర్కొంది. లీజు గడువు సైతం చాలాకాలం కిందే ముగిసినా.. ఒప్పందం పునరుద్ధరించకపోయినా.. అద్దె చెల్లించకుండా అక్కడే ఉంటున్నారని వ్యాఖ్యానించింది. ఒక ప్రభుత్వ సంస్థకు అద్దె చెల్లించకుండా కొనసాగుతున్న పిటిషనర్ ఎలాంటి ఉపశమనానికి అర్హులు కారని పేర్కొంది. సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ తుది ఆదేశాలు జారీచేసింది.

'నిందితులు చట్టసభలకు వెళ్లకుండా చూడాలి'

పంజాగుట్ట, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): నిందితులు ఎన్నికల్లో గెలిచి చట్టసభలకు వెళ్లి చట్టాలు చేస్తున్నారని పలువురు వక్తలు ఆరోపించారు. వారికి మనమే అధికారం ఇచ్చి తప్పు చేస్తున్నామని అన్నారు. ఫోరం ఫర్ డెమొక్రసీ అండ్ గ్లోబల్ పీస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సంస్థ అధ్యక్షుడు అనంతుల శ్యామ్‌మోహన్, ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బండారి కమలాకర్ రావు, కార్యదర్శి శ్రావణ్, కెప్టెన్ పాండురంగారెడ్డి, డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు సమగ్రమైన నైతిక ప్రవర్తనా నియమావళి రూపొందించి అమలు చేయాలని కోరుతూ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ఎన్నికల సంఘానికి రాసిన లేఖను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు బూతులు ఎక్కువగా మాట్లాడుతున్నారని, దీనివల్ల చాలామంది సమావేశాలు, చర్చాగోష్ఠులు కుటుంబ సభ్యులతో కలిసి చూడలేకపోతున్నారని అన్నారు. నిందితుడు చట్టసభల్లోకి వెళితే ఐదేళ్ల జీతభత్యాలు, పింఛన్ ఇవ్వకూడదన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేటప్పుడే అభ్యర్థుల చరిత్ర తెలుసుకోవాలన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపిన లేఖను ప్రదర్శిస్తున్న ఫోరం ఫర్ డెమోక్రసీ అండ్ గ్లోబల్ పీస్ సంస్థ ప్రతినిధులు



కపిల్ బరాబరిని అభినందిస్తున్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కపిల్ బరాబరి

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కపిల్ బరాబరి నియమితులయ్యారు. 20 ఏళ్లుగా ఆర్‌ఎస్‌ఎస్ పరివార్‌లో కీలకపాత్ర, హిందు సనాతన ధర్మాన్ని కాపాడుటకు అనేక కార్యక్రమాలు చేస్తూ హిందువు యువతలో చైతన్యం కలిగిస్తూ బీజేపీలో క్రియాశీల సభ్యుడిగా పనిచేస్తూ దళితుల సమస్యలపై కపిల్ బరాబరి పోరాడుతున్నారు. దీంతో ఆయన సేవలను గుర్తించిన బీజేపీ బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన కపిల్ బరాబరిని బీజేపీ ఎస్సి మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన సేవలను గుర్తిస్తూ బీజేపీ ఎస్సి మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంతో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్, రాష్ట్ర బీజేపీ మహిళా ప్రధానకార్యదర్శి బంగారు శృతి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కపిల్ బరాబరి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు

తిరుమలగిరి ఫిబ్రవరీ 20 (ఆంధ్రజ్యోతి): ఈనెల 23 నుంచి 24వ తేది శనివారం, ఆదివారం వరకు లాల్‌బజార్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆధార్ కార్డు అప్డేట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డ్ 7వ వార్డ్ మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఆధార్ కార్డ్ అప్డేట్ కోసం పుట్టిన తేది పత్రం, టెన్త్ క్లాస్ మెమో, ఓటరు కార్డ్, విద్యుత్ బిల్లు, లేదా గ్యాస్ బిల్లు ఆధార్ కార్డ్ అప్డేట్ కోసం వచ్చే పౌరుల వెంట తీసుకొని రావాలని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందని చెప్పారు. వార్డ్-7 పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఫిబ్రవరి 26నుంచి మార్చి24 వరకు కాచిగూడ-నిజామాబాద్ రైళ్లు రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలో ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా కాచిగూడ- నిజామాబాద్- కాచిగూడ రైళ్లు (07596-07593) ఫిబ్రవరి 26 నుంచి మార్చి 24 వరకు రద్దు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. అలాగే ఫిబ్రవరి 23,25వ తేదీల్లో కాచిగూడ-నగర్సోయిల్-కాచిగూడ రైళ్లు (07435-07436) తిరుచురాపల్లి-నగర్సోయిల్ మధ్య పాక్షికంగా రద్దు చేసినట్టు పేర్కొన్నారు. ఫిబ్రవరి 26న హౌరా-కన్యాకుమారి రైలు(12665) తిరుచురాపల్లి, కరూర్, ఎరోడ్, పొదనూర్, పలక్కాడ్, తిరువనంతపురం సెంట్రల్ మీదుగా దారి మళ్లించనున్నట్టు తెలియజేశారు.

రైతులను మోసం చేసిన బీజేపీ

● జస్టిస్ చంద్రకుమార్

పంజాగుట్ట, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇస్తామని 2014 ఎన్నికల్లో బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొని రైతులను మోసం చేసిందని, పదేళ్ల అధికారంలో ఉన్నా రైతుల డిమాండ్లను పట్టించుకోకుండా వారి ఉద్యమాన్ని అణచివేయడానికి క్రూరమైన పద్ధతులు అమలు చేస్తోందని పలువురు వక్తలు ఆరోపించారు. మోదీ పదేళ్ల పాలనలో 7.50 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, బడా కార్పొరేట్ సంస్థలకు 14 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని వారు ఆరోపించారు. తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ రైతుల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ సమితి అధ్యక్షుడు ఓర్సు ఇంద్రసేన అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రైతు పంటను మార్కెట్‌కు తెచ్చినప్పుడు దళారులు, వ్యాపారులు ధరలు తగ్గించి దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. సమావేశంలో తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు జి.రవీందర్, తెలంగాణ సమాఖ్య అధ్యక్షుడు కరుణాకర్ దేశాయ్, వివిధ సంఘాల ప్రతినిధులు నైనాల గోవర్ధన్, సొగరా బేగం, అంబు రాథోడ్, ప్రొఫెసర్ పద్మజా షా, పృథ్వీరాజ్ యాదవ్, కామేశ్వర్ రావు, పాశం యాదగిరి పాల్గొన్నారు.



రేతిఫైల్ బస్టాండు వద్ద కాలిపోయిన కారు

రేతిఫైల్ వద్ద కారులో మంటలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాండు వద్ద మంగళవారం తెల్లవారుఝామున సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వైపు వస్తున్న ఐన కారులో మంటలు రావడంతో కారులో ఉన్న వారిని డ్రైవర్ దింపివేసి డ్రైవర్ కూడా కిందికిదిగిపోయి తృటిలో తప్పించుకున్నారు. కారు యజమాని ఎవరు అనేది వివిధ కోణాలలో గోపాలపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని ఆర్పేశారు. కారు పూర్తిగా కాలిపోయిందని పోలీసులు తెలిపారు.